

19 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,19 నవంబర్ 2025

8 పేజీలు


## ఏలూరులో పోలీసుల అదుపులో

# 15 మంది మావోయిస్టులు

**- ఉలిక్కిపడిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలు**





**ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లా సూర్యబ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా మావోయిస్టు కేంద్ర కమిటీ అనుచర బృందాలు ఉన్నాయన్న సమాచారంతో విజయవాడ, కాకినాడ,ఏలూరు నగరాలలో ఆయా జిల్లాల ఎస్పీల సారథ్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు,గ్రేహౌండ్స్, అక్టోపస్ బలగాలు,కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అందులో భాగంగానే మంగళవారం ఏలూరు గ్రీన్ సిటీలో ఒక ఇంటిని చుట్టుముట్టారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ నేరుగా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఏలూరు మినీ బైపాస్ రోడ్డు సమీపంలో, పెద్దగా జన సంచారం లేని అపార్ట్మెంట్ల సముదాయాల చివరలో వడ్లపూడి నాగభూషణా చార్యులు అనే వ్యక్తి గృహాన్ని గత 20 రోజుల క్రితం ప్లేస్మెంట్ సర్వీస్ అనే ఉద్యోగాల కల్పన పేరుతో ఒరిస్సా రాష్ట్రం నుండి వచ్చిన దాపు 15 మంది మావోయిస్టులను జిల్లాఎస్పీ కె.శివప్రతాప్ కిషోర్‌సారథ్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగారు. మావోయిస్టులను అదుపులోకి తీసుకొని జిల్లా ఎస్పీకార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన మహిళా పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. విజయవాడ నుండి అక్టోపస్ పోలీస్ బృందాలు ఉదయం 11:30 గంటలకు ఇచ్చిన సమాచారం మేరకు12,12:30 గంటల మధ్య ఇలా ఎస్పీ రంగంలోకి దిగి 15 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. 12 మందిని గ్రీన్ సిటీలో,

- తరువాయి 2లో..

## ప్రజలకు మెరుగైన సేవలు

# అందించే విషయంలో రాజీ లేదు

- నిర్లక్ష్యాన్ని ప్రదర్శించే అధికారులపై తీవ్రమైన చర్యలు
- 'దిశ ' సమావేశంలో అధికారుల తీరుపై ఎంపీ పుట్టా మహేష్ తీవ్ర ఆగ్రహం
- ఏలూరు ఆసుపత్రి సిబ్బంది పనితీరు, ఔషధాల వినియోగంపై విచారణకు ఆదేశం





**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో మంజూరైన పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయవలసిందేనని, పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తీవ్రమైన చర్యలు ఉంటాయని పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ పుట్టా మహేష్ కుమార్ అధికారులను హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) ఎంపీఅధ్యక్షతన జరిగింది. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధినిధులతో చేపట్టిన పనులు,జాతీయ రహదారులు, జిల్లా రహదారులు, పరిశ్రమల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్.ఆర్.) నిధులు, రైల్వే ఓవర్ బ్రిడ్జిల పనులు, ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సేవలు, తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నిర్లక్ష్యంవహించే అధికారులను ఉపేక్షించేదిలేదన్నారు. జిల్లాలో రోడ్ల పరిస్థితిపై ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో గుంతలు పూడ్చి మరమ్మత్తులు చేసారని, వాటికి వెంటనే మరమ్మత్తులు వచ్చాయన్నారు. కైకలూరు–భీమవరం, కైకలూరు–గుడివాడ రోడ్ల పనులకు సంబంధించి కాంట్రాక్టు సమయం పూర్తిఅయినప్పటికీ పనులుపూర్తి కాక పోవడంతో ఆర్అండ్‌బి

- తరువాయి 2లో..

## షెల్టర్ జోన్‌గా ఏలూరు...(స్టోరీ 8లో )

## నేడు పండుగ వాతావరణంలో

# 'అన్నదాతా సుఖీభవ'

**- అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈనెల 19వ తేదీన 'అన్నదాతా సుఖీభవ' కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం 'అన్నదాతా సుఖీభవ' కార్యక్రమం నిర్వహణపై అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈనెల 19వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం 'అన్నదాతా సుఖీభవ' ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్నదని,జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని,రైతులందరూఈ కార్యక్రమం లో బాగస్వాములయ్యేలాఅధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.దేశ ప్రధాని నరేంద్రమోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పాల్గొననున్న 'అన్నదాతా సుఖీభవ' కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను ప్రోటోకోల్ ప్రకారం ఆహ్వానించాలన్నారు.కార్యక్రమంలో పాల్గొనే రైతులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, మండల,గ్రామ స్థాయి వ్యవసాయాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే

# గ్రామాలభివృద్ధి

**- డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘు రామ కృష్ణంరాజు**



**పాలకోడేరు,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే ఉండి నియోజక వర్గంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘు రామకృష్ణం రాజు అన్నారు. మోగల్లు, కోరుకొల్లు గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉండి నియోజకవర్గంలో అన్ని చివరి గ్రామాలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రజలు అనారోగ్య బారిన పడకుండా స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. మొగల్లు గ్రామంలో మిలియన్ లీటర్ల మైక్రో వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను కోరుకొల్లులో సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఉండి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ మైక్రో వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్‌పిపి భూపతిరాజు

- తరువాయి 2లో..



## మాదకద్రవ్యాల వినియోగం ఉంటే

# ఉక్కు పాదంతో అణచివేయాలి

- పోలీస్ అధికారులు,జడ్పీ హెడ్మాస్టర్‌లతో తరచూ మమేకం కావాలి
- మత్తుకు బానిసలైన వారు ఉంటే డి–ఎడిక్షన్ సెంటర్ నందు చికిత్స

**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకున్న చర్యలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తో కలిపి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ గంజా వినియోగం అనే మాట వినిపించకూడదని,

- తరువాయి 2లో..

# ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో రాజీ లేదు

**మొదటిపేజి తరువాయి**

అధికారులను ఎంపీవివరణ అడిగారు.ఏలూరు-జంగారెడ్డిగూడెం రహదారి పనులు వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ప్రతిపాదించిన 12 రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను వెంటనే పూర్తిచేసి, 2026, మార్చినెలనుండి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని కొల్లేరు అభయారణ్యం ప్రాంతంలో ప్రజల ప్రాథమిక అవసరాల కల్పనకు అటవీ శాఖ అధికారులు ఆటంకం కలిగిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు.అటవీ శాఖ అధికారులు త్రాగునీరు, రోడ్లు, వరి సాంప్రదాయ సాగుకు కూడా ఆటంకం కలిగిస్తున్నారన్నారు. ప్రస్తుతం 'దిశ' సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తరవాత సమావేశం నాటికి నూరుశాతం పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

**- ఏలూరు ఆసుపత్రిలో సిబ్బంది పనితీరుపై విచారణ -**ఎంపీ ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిరుపేద రోగులకు సరైన వైద్య సేవలు లభించడం లేదని, వైద్యులు, సిబ్బందిలో అలసత్వం, జవాబుదారీతనం లేకపోవడం కనిపిస్తున్నదన్నారు. రోగులకు మందులు ఇచ్చినట్లు కేస్ షీట్ల లో నమోదు చేస్తున్నారని,కానీ ఇవ్వడం లేదని తనకు ఎన్నో ఫిర్యాదులు అందాయని,రోగులకు సేవలు, మందుల వినియోగంపై సవివరమైన విచారణ చేయించి, నివేదికననుసరించి సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని ఎంపీ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన పనులు నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు మార్కెట్ యార్డ్ వద్ద ఆర్ ఓ బి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సీతంపేట ఆర్ ఓ బి కారణంగా దేవాలయం, కొందరి గృహాలకు ఇబ్బంది ఉన్నదని ,ఆర్ ఓ బీ అలైన్మెంట్ మార్చాల్సిందిగా కోరారు.

గుండుగొలను - హనుమాన్ జంక్షన్ మధ్య జాతీయ రహదారిలో కొన్ని రోడ్డు నిర్మాణంలో సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించని కారణంగా వాహన ప్రమాదాలు జరుగుతున్నా యని, వాటిని సరిచేయాలన్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి ప్రజల సేవలపై ప్రజల ఫిర్యాదులు నమోదుకు ప్రత్యేక యాప్ రూపొందించామని,చింతలపూడి నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలోని రైతులు సంప్రదాయరీతిలో వరి సాగుచేసుకునేందుకు అటవీ శాఖాధికారులు అవకాశం కల్పించాలన్నారు.ప్రాథమిక సహకార సంఘాలు బకాయిలు చెల్లించాల్సిందేనన్నారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తీవ్ర దుర్గంధాన్ని భరించలేక పోతున్న ప్రజలు




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక తీవ్ర దుర్గంధంతో ప్రజలు భరించలేని జీవనం గడుపుతున్నారు. ఎడ్ల బజార్ స్మశాన వాటిక వెళ్లే దారి ప్రక్కనగల డంపింగ్ యార్డ్ ఇటీవల కురిసిన వర్షాలకు కుళ్ళి తీవ్రదుర్గంగా వెదజల్లుతోందని,ఆ ప్రాంతంలో వ్యాపారస్తులు, అలాగే రెండు కిలోమీటర్ల మేర పట్టణంలో దుర్గంధం వాసన వస్తుందని నివాసితులు వాపోతున్నారు,మున్సిపల్ అధికారులు కనీసం ఈ విషయంపై కన్నెత్తి చూడడం లేదు,ఇళ్లల్లోకి దోమలు ఈగలు రకరకాలైన విషపు పురుగులు వస్తున్నాయని తీవ్ర అనారోగ్యం పాలు అయ్యే అవకాశాలు ఉన్నందున, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు స్పందించి జటిలమైన ఈ సమస్యను తీర్చాలని కోరుతున్నారు, మునిసిపల్ ఎన్నికలు జరిగి కొన్ని సంవత్సరాలు అయినందున పాలకమండలి లేకపోవడం, ప్రతిపక్షం మాట్లాడే అవకాశం లేకపోవడంతో అధి కారులదే ఇష్టారాజ్యంగా మున్సిపాలిటీ తయారైందని పలువురు విమర్శిస్తున్నారు,

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్‌లో భాష్యం విద్యార్థులు



పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండ స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాల విద్యార్థులు నాలుగో తరగతి చదువుతున్న కొప్పర్తి యామిని, కొప్పర్తి భరద్వాజ్ ,కుడిపూడి లోహిత శ్రీ దుర్గ, బొంతు షాన్వి శ్రీ, ఆరో తరగతి చదువుతున్న వెలగల ప్రజ్ఞ సాయి శరణ్య, ఏడో తరగతి చదువుతున్న కుడిపూడి కుశ్వంత్ సాయి మణికంఠ ఆదివారం నాడు శ్రీకాళహస్తిలోని "శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము- దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్తీకమాస మహోత్సవము"లలో తమ అసామాన్య ప్రతిభతో చక్కని నాట్య మెలుకువులతో నాట్య ప్రదర్శనను ప్రదర్శించినందుకుగాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సలో స్థానాన్ని కైవసం చేసుకున్నారు.నాట్య మెలుకువలు నేర్పినటువంటి తమ పాఠశాల డాన్స్ మాస్టర్ కవురు కరుణ కుమార్ (నటరాజ్)ని ప్రత్యేకంగా అభినందించారు. ఇంతటి ప్రతిభావంతమైనటువంటి గౌరవ స్థానాన్ని వారు పొందినందుకు అది మాకు ఎంతో ఆనందదాయకమని, గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇంచార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి,చాంప్స ఇంచార్జ్ రాణి రోజాజీ , ఉపాధ్యాయ, పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా వైసిపి సంతకాల సేకరణ



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : స్థానిక 25 వ వార్డు లో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి చిన్నా ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మచిలీపట్నం పరిశీలకులు జెట్టి గురునాధ రావు,జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి ముప్పిడి శ్రీను వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు పట్టణ అధ్యక్షులు కర్పూరం గవరయ్య గుప్తా కౌన్సిలర్లు చిటికెల అచ్యుతరామయ్య ఎల్వీఆర్ నేకూరి కిషోర్ ఉగ్గం దుర్గాప్రసాద్ కనుమూరి లావణ్య అనుబంధ విభాగ అధ్యక్షులు తాడేపల్లి ఉమాదేవి పటాన్ పర్వేజ్ జీడిగంటి రామారావు వైసిపి నాయకులు అడపాల రాంబాబు మహమ్మద్ కబీర్ చిప్పాడ వెంకన్న కంచర్ల విష్ణు గెద్దాడ శ్రీను షేక్ అమీర్ నెట్రు గణేష్ పెసర గంటి త్రిమూర్తులు కిరణ్ జహీర్ కందుకూరి నాగు ఎండి జాబిర్ సుభాని బెజవాడ సుబ్బారావు రామ్ శెట్టి కిషోర్ రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మచిలీపట్నం పరిశీలకులు జెట్టి గురునాధరావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు పేదవాడికి ఉపయోగపడాలని జగన్ మోహన్ రెడ్డి ఆలోచన చేస్తే కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని తీసుకొచ్చి పేదవాడికి వైద్యం అందకుండా చేయాలని ముఖ్య ఉద్దేశంతో చూస్తుందని అన్నారు.

## హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌చే కార్తీక వన సమారాధన



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : జిల్లా ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువు సాయినాథ్ కళ్యాణ మండపంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పి ఎం పి వైద్యుడిగా సేవలందిస్తూ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్ అలీ జిన్నా ను పి ఎం పి అసోసియేషన్ జిల్లా శాఖ ఘనంగా సత్కరించింది.వైద్య రంగంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ రాజకీయాల్లో రాణించటం శుభ పరిణామం అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి పి టి రాజు, జిల్లా నాయకులు పరమేశ్వరులు కొనియాడారు. సమాజ సేవ కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని గుర్తింపు సాధ్యపడుతుందని జిన్నా నిరుప్పించారని అని అసోసియేషన్ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో చిట్టి సుభాన్, పెనుమంట్ర మండల పి ఎమ్ పి అసోసియేషన్ అధ్యక్షులు గోపాలకృష్ణ, కార్యదర్శి నాగరాజు, ట్రెజరర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో పోలీసుల అదుపులో 15 మంది మావోయిస్టులు

**మొదటిపేజి తరువాయి**

మరో ముగ్గురిని బయట అదుపులోకి తీసుకున్నారు.ఈకార్డాన్ సెర్చ్‌లో భాగంగా కేంద్ర మావోయిస్టు అనుచర బృందంగా అనుమానిస్తున్న 15 మందిని ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్,డిఎస్పి శ్రావణ్ కుమార్ ఆపరేషన్ లో పాల్గొన్నారు. వహించారు.ఈ15 మందిలో ఐదుగురు మహిళలు ఉండగా పదిమంది పురుషులు ఉన్నారు.అయితే వీరుసంఘ విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఏలూరునగరానికి వచ్చారా?తల దాచుకునేం దుకు వచ్చారా? అన్న అంశంపై పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు బుధవారం విజయవాడలో విచారణ అనంతరం పోలీసులు వెల్లడించనున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలభివృద్ధి

**మొదటిపేజి తరువాయి**

సత్య నారాయణరాజు (చంటిరాజు)మండల టిడిపిఅధ్యక్షులు కొత్తపల్లి సూర్య నారాయణరాజు(బాబు), గ్రామ సర్పంచ్ మల్లిపూడి కృష్ణకుమారి శ్రీనివాస్ కార్యదర్శి సుజాత కోరుకొల్లు నీటి సంఘ అధ్యక్షులు గాది రాజు శ్రీనివాసరాజు సంబంధిత అధికారులు కూటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగం ఉంటే ఉక్కు పాదంతో అణచివేయాలి

**మొదటిపేజి తరువాయి**

ఏదైనా కేసులు గుర్తిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని గట్టిగా హెచ్చరించారు. బాలలు, యువత జీవితాలపై గంజా ప్రభావం ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని, వారి బంగారు భవిష్యత్తును కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మండలాల పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్లు జిల్లా పరిషత్ పాఠశాలల హెడ్మాస్టర్లతో తరచూ మమేకమై గంజా, తదితర మత్తు పదార్థాల వినియోగంపై సమాచారాన్ని రాబట్టాలన్నారు. కళాశాలలు, పాఠశాలల నందు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలో 300 కళాశాలలు, 597 బహిరంగ ప్రదేశాలు, 58 గ్రామాలలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన ప్రచారాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరికైనా మాదకద్రవ్యాల వినియోగంపై సమాచారం తెలిస్తే, 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఈగల్ బృందానికి సమాచారాన్ని అందించాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు కళాశాలలో, పాఠశాలల్లో 826 ఈగల్ క్లబ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన చర్యలను వివరించారు. జిల్లాలో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, 1985 క్రింద 2025 జనవరి నుండి నేటి వరకు 12 కేసులు నమోదు కాగా 57 మందిని నిందితులుగా గుర్తించి, 55 మందిని అరెస్టు చేయడం జరిగిందని, 40.399 కేజీల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 64 కేసుల్లో సీజ్ చేసిన మొత్తం 641.544 కిలోల గంజాయిని జూలై 9న పల్నాడు జిల్లాలోని జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నందు దహనం చేయడం జరిగిందన్నారు. అలాగే 21 కేసుల్లో సీజ్ చేసిన 594.844 కిలోల గంజాయి దహనం చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.జూమ్ కాన్ఫరెన్స్లో డీఎస్పీలు ఆర్. జై సూర్య, డాక్టర్ శ్రీ వేద, విశ్వనాథ్, జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.వి ప్రసాద్ రెడ్డి , డీఈవో ఇ.నారాయణ, జిల్లా రవాణా శాఖ అధికారి కే ఎస్ ఎన్ వి కృష్ణారావు, రెవిన్యూ, పోలీస్, ఫారెస్ట్ అధికారులు, ఈగల్ బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వరునికి లక్షరుద్రాక్షలతో అర్చన



పెనుమంట్ర,మేజర్ న్యూస్: కార్తికమాసం మంగళవారం మాస శివరాత్రి విశేష పర్వదినం సందర్భంగా సుప్రసిద్ధ శైవక్షేత్రం జుత్తిగలో శ్రీ ఉమా వాసుకి రవి సోమేశ్వర స్వామి వారికి కార్తికమాస నిత్యాభిషేక కార్యక్రమంలో భాగంగా ఆలయ అర్చకులు ర్యాలీ వాసుశర్మ, సాయి గణేష్ శర్మ ,రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ అధికారి పి.ఆర్. కే.ఎస్. సాయిప్రసాద్ శ్రీ స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు,శ్రీ పార్వతీ దేవి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారికి లక్ష రుద్రాక్షలతో ప్రత్యేక అర్చన చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ, భక్తులు పాల్గొన్నారు.

# 150వ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు





**ఏలూరు,మేజర్ న్యూస్:** యూనిటీ ఆఫ్ ఇండియా' కార్యక్రమం స్థానిక ఇండోర్ స్టేడియం నిర్వహించారు. భారతదేశ ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకుని భారతదేశ ఏకత్వం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్,జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్.సూర్య చంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు,వివిధ శాఖల ప్రముఖులు, ఎన్.సి.సి క్యాడెట్లు వివిధ పాఠశాలలో కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు సుమారు 500 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎన్. సూర్య చంద్రరావు సర్దార్ పటేల్ గొప్ప సేవలను గుర్తు చేస్తూ ప్రసంగించారు. భారత దేశంలో సివిల్ సర్వీసెస్ వ్యవస్థాపకులు భారతదేశంలో సమర్థవంతమైన పాలన కోసం ఐఏఎస్,ఐపీఎస్ వంటి ఉన్నత సివిల్ సర్వీసులను ప్రవేశపెట్టిన ఘనత కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్ కే దక్కుతుంది. ఆయన పేరు మీదే హైదరాబాద్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ స్థాపించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, రెవెన్యూ అధికారులు,ఈగల్ ఆర్.ఎస్.ఐ ఉదయ భాస్కర్ హెడ్ కానిస్టేబుల్ సూర్య చక్రి, విద్యార్థిని విద్యార్థులు ఎన్.సి.సి క్యాండిడేట్లు పాల్గొన్నారు.

## శాఖా గ్రంధాలయంలో వ్యాస రచన పోటీలు





**ద్వారాకతిరుమల,మేజర్ న్యూస్,** స్థానిక గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు భాగంగా 5వ రోజు మంగళవారం ఉదయం 10గంటలకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆరు,ఏడు తరగతులకు గ్రంధాలయాల ఉపయోగం గురించి ,8,9,10 తరగతులకు తుఫాన్‌ల వల్ల కలిగే నష్టాల గురించి వ్యాసరచ జరిగింది. అనంతరం మధ్యాహ్నం 2గంటలకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జడ్.పి.హెచ్.స్కూల్, సంస్కృత ఉన్నత పాఠశాల, శ్రీనివాస స్కూల్, సెయింట్ జేవియర్ స్కూల్,గురుకుల పాఠశాల,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జెవియర్ స్కూల్ మాస్టర్ బి.ఏసురత్నం, నాగరాజు, సంస్కృత ఉన్నతపాఠశాల టీచర్ సుధాకర్ పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి యన్.సి.హెచ్. రామకృష్ణ. సహాయకురాలు బట్టు మణి, విద్యార్థులు,పాఠకులు, పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



**దెందులూరు,మేజర్ న్యూస్ :** గుర్తుతెలియని వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి చెందాడు. ఈ ఘటన దెందులూరు రైల్వే గేటు సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. మృతుడు 30 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి,5'6 అడుగుల ఎత్తు ఉంటాడని రైల్వే పోలీసులు తెలిపారు. బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు,ఎరుపు నలుపు గీతలు గల పొడుగు చేతుల చొక్కా ధరించి ఉన్నాడు. వివరాలు తెలిసినవారు రైల్వే పోలీసులను సంప్రదించాలని సూచించారు. రైల్వే హెచ్ సి శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లక్కవరం శాఖా గ్రంధాలయంలో కవి సమ్మేళనం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని లక్కవరం శాఖ గ్రంథాలయంలో కవి సమ్మేళనం విద్యార్థిని,విద్యార్థులకు దేశభక్తి పాటల పోటీలు జరిగాయి. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అన్వర్ భాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తపల్లి హై స్కూల్ హెచ్ఎం కె.లీలా కుమార్ పాల్గొని ప్రముఖ కవి శ్రీశ్రీ రచయితల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో కామవరపుకోట సిపిఐ జిల్లా నాయకులు టీవీఎస్ రాజు,బిఎన్ సాగర్,పలువురు వక్తలు ప్రసంగించారు. ప్రజానాట్యమండలి తరఫున సబ్బి కనకారావు, షేక్ ఫకీర్ సాహెబ్ గానాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో బి రామాంజనేయులు మాస్టర్,కె. ప్రశాంత్ మాస్టర్,కమిటీ ఉపాధ్యక్షులు దల్లి హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మాగంటి మౌనిక, గన్నమనేని సత్యనారాయణ, గ్రంథాలయాధికారి రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరను ఇవ్వాలి



**పాలకోడెరు,మేజర్ న్యూస్:** కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు మాని రైతు పండించే పంటకు గిట్టుబాటు ధరను ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనాయణ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పశ్చిమ గోదావరి జిల్లా 23వ జిల్లా మహాసభలు మంగళవారం అల్లూరి సీతారామరాజు,డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లో జరిగింది. మహాసభల అధ్యక్ష వర్గంగా చీర్ల పుల్లారెడ్డి, తాళ్లూరి హరిహర లక్ష్మణ్, చింతపల్లి లక్ష్మీ కుమారి వ్యవహరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం సూర్య నారాయణ , రైతు సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షులు బి.బలరాం మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు చేసి వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్ గత మూడేళ్ల కాలంలో రైతు సంఘం చేసిన కృషి పై నివేదిక ప్రవేశపట్టగా అన్ని మండలాల నుంచి హాజరైన ప్రతినిధులు మాట్లాడారు. ఈ మహాసభలకు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు అక్రియ్య సౌహార్ద్ర సందేశం ఇచ్చారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడాలి





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ఆధునిక సమాజంలో సైబర్ నేరాలకు పాల్పడే వారు అధికమయ్యారని వారి బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్త పడాలని ఉన్నత పాఠశాల పిఈటి పి శ్రీనివాస్ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై వ్యాసరచన, ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం ,వ్యాసరచన ప్రాథమిక విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం.శ్రీదేవి,ఉపాధ్యాయులు కొత్తూరు సుబ్బయ్య, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రైతుల ఖాతాలలో అన్నదాత సుఖీభవ జమ : ఏవో గంగాధర్



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు ఈనెల 19వ తేదీన రైతులు ఖాతాలలో ప్రభుత్వం జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి కే గంగాధర్ తెలిపారు. మంగళవారం దర్భగూడెం, స్వర్ణవారిగూడెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కు సంబంధించి రూ.7వేలు రైతులు ఖాతాలు జమ అవుతాయని అన్నారు. అలాగే మధ్యాహ్నం జీలుగుమిల్లి మండల ంలో 11 రైతు శిక్షణ కేంద్రాలలో రైతులతో పిఎం మోడీ ,సీఎం చంద్రబాబు నాయుడు రైతుల నిర్దేశించి ప్రసంగిస్తారని దానిని లైవ్ టెలికాస్ట్ ప్రదర్శించబడుతుందని అన్నారు. జీలుగుమిల్లి మండలంలో 3,284 మంది రైతులు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ సంబంధించి లబ్ధి పొందుతున్నారని అన్నదాత సుఖీభవ రెండవ విడత, 21 విడత పీఎం కిసాన్ కలిపి రూ.7వేలు జమవుతుందని తెలిపారు.

### వెలగలేరు వైసిపి సీనియర్ నేత ఆదిమూర్తి గుండె పోటుతో మృతి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** వెలగలేరు గ్రామ వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు చెల్లూరి ఆదిమూర్తి(64) సోమవారం రాత్రి గుండె పోటు వల్ల మృతి చెందారు. అయన వెలగలేరు వ్యవసాయ సొసైటీ మెంబర్గా గతంలో సేవలు అందించారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరికీ వివాహాలు అయ్యాయి. ఆదివారం స్థానిక విశ్వ బ్రాహ్మణ సంఘం కార్తీక వన మహోత్సవం కార్యక్రమంలో ఆది మూర్తి ఉత్సాహంగా పాల్గొన్నట్టు పలువురు తెలిపారు. ఆది మూర్తి ఆకస్మిక మృతికి స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు.

### నేత్రాపర్వంగా నరసింహుని హోమాలు ,పంచ హారతులు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమైన ఐఎస్ జగన్నాథపురం గ్రామంలో సుందరగిరి కొండపై స్వయం వ్యక్తిగా కొలువైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం సుదర్శన,నృసింహ ధన్వం తరి, గరుడ, ఆంజనేయ, సుబ్రహ్మణ్య, హోమాలు ,మూల విరాట్ స్వామికి విశేష పంచా మృత అభిషేకం, పంచ హారతులు, నీరాజన మంత్ర పుష్పములు వేద పండితులు రిత్వికులు నిర్వహించారు. 72 మంది దంపతులు హోమాలలో పాల్గొని పూజలు జరుపుకున్నారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ద్వారకాతిరుమల - కామవరపుకోట రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన





**– చేసిన ఎమ్మెల్యే 'పత్సమట్ల',ఆప్కాబ్ చైర్మన్ 'గన్ని'**

**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు సంతపేట నుంచి జంక్షన్ మీదుగా ద్వారకాతిరుమల వెళ్లేయాత్రికులరోడ్డు కష్టాలకు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు చొరవతో పరిష్కారం లభించింది. భీమడోలు సంతపేట నుంచి ద్వారకాతిరుమల మీదుగా కామవరపు కోట వెళ్లేందుకు గల ఆర్ అండ్ బి రోడ్డును గత పుష్కరాల సమయంలో అభివృద్ధి చేశారు. ట్రాపిక్ ఒత్తిడి ఇతర కారణాలవల్ల సంతపేట నుంచి 1.80 కిలోమీటర్ల పొడవు గల జంక్షన్ వరకు గల రోడ్డు పూర్తిస్దాయిలో ధ్వంసమయ్యింది. దీనిపై చొరవ తీసుకున్న శాసనసభ్యులు ఇటీవల కాలంలో ఆపొడవున గల రోడ్డు మరమ్మతుకు రూ.10లక్షల ప్రత్యేక నిధులువిడుదల చేశారు. ఆ తరువాత నిర్మాణం జరిగిన రోడ్డు,ఆ తర్వాత కాలంలో కురిసిన వానలు,వచ్చిన వరదల కారణంగారోడ్డు మరొకసారిధ్వంసమయ్యింది. దీనిపై మరొకసారి స్పందించిన శాసనసభ్యులు,ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఆర్అండ్బి అధికారులు,ఇతర ఉన్నతాధికారులతో చర్చించారు.రోడ్డుకు రెండు వైపులా గల ఆక్రమణలు తొలగించి, ఆ ప్రాంతంలో మార్జిన్ ఏర్పాటుకు అనుమతులు లభించాయి. మంగళవారం సాయంత్రం రోడ్డు అభివృద్ధి పనులకు శాసనసభ్యులు ,ఆప్కాబ్ చైర్మన్ సంయుక్తంగా శంకుస్థాపన చేశారు.రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. త్వరలో రానున్న పుష్కరాలను పురస్కరించుకొని,ఉంగుటూరు ,ద్వారకాతిరుమల శాసనసభ్యులు,ఆప్కాబ్ చైర్మన్ సహాయ సహకారాలతో రోడ్డును మరొక మారు అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమడోలు ఎఎంసి చైర్మన్ గిరి,తహసిల్దార్ రమాదేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఉషాకుమారి, పొలసానిపల్లి సర్పంచ్ రహీమా బేగం హసేన,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పొగాకు నారుమడులు దగ్గర నుంచి రైతాంగం శ్రద్ధ తీసుకోవాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** వర్జీనియా పొగాకు నారుమడులు పెంపకంపై రైతాంగం ముందునుంచే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్ ఎల్ ఎస్ రీజియన్ మేనేజర్ జి.ఎస్.కె.ప్రసాద్ సూచిం చారు. టుబాకో బోర్డు 32వ వేలం కేంద్రం జంగారెడ్డి గూడెం మండలం చిన్న వారి గూడెం గ్రామంలో మంగళ వారం ఆర్ఎం ప్రసాద్ తిరుమల శెట్టి రవికి చెందిన పొగాకు నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వర్జీనియా పొగాకు సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులు ఆర్.ఎం ప్రసాద్కు చిరు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ హర్ష, రైతులు బుద్దాల సత్యనారాయణ,తిరుమల శెట్టి రవి,మాదాసు సత్యనారాయణ, బుద్దాల రాజు,పొనగంటి ముత్తయ్య,బండారు వీరస్వామి,దాకవరపు వెంకటేశ్వర రావు,బండారు ప్రసాద్,తదితర రైతులు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియా మృతులకు దువా ప్రార్ధనలు



**మంగళగిరి / జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మ శాంతికై మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఎంఏ షరీఫ్, రాష్ట్రమంత్రి ఎండి పరూఖ్,రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ హసన్ భాషాతో కలిసి జంగారెడ్డిగూడెంకు చెందిన ప్రముఖ ముస్లిం,టిడిపి సీనియర్ నాయకులు షేక్ ముస్తఫా పాల్గొని మృతులకు స్వర్గ ప్రాప్తి కలగాలని కోరుతూ ప్రార్ధన దువా చేశారు.

# పట్టణ ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో వన సమారాధన





**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** గ్రామ శివారు హర్ష వనంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం వన సమారాధన నిర్వహించారు.ముఖ్య అతిథిగా శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు.ముందుగా ఆర్యవైశ్య మహిళలు ఉసిరి చెట్టుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రుచికరమైన పిండి పదార్థాలతో వనభోజనా కార్యక్రమాన్ని ప్రారంభించారు .పిల్లలకు ,పెద్దలకు, కుర్చీల ఆటలపోటీలు, ఊయ్యల ఆటలు,నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వర రావు,దేవరపల్లి వీరస్వామి చౌదరి, సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు,బొబ్బ రాము, అద్దంకి శేఖర్,మాసిరెడ్డి హరిబాబు,అక్కిశెట్టి సుధాకర్,గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,మండల ఐ టీడీపీ అధ్యక్షులు ఏపూరికిషోర్, పాకలపాటి మాణిక్యాలరావు గ్రామపార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ రావు,గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు, గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు ,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు ఏర్పాటుతో దళారీ వ్యవస్థకు చెక్

**– కేంద్రం ప్రారంభించిన సొసైటీ చైర్మన్ సత్యనారాయణ**



**పెదవేగి,మేజర్ న్యూస్:** ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో దళారీ వ్యవస్థకు చెక్ పడిందని పెదవేగి సొసైటీ చైర్మన్ తాతా సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రం పెదవేగిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(సొసైటీ)లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ తాతా సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదవేగి సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలుకు 13 గ్రామాలను కేటాయించారన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి, గిట్టుబాటు ధరను అందుకోవాలని ఆయన సూచించారు. తాన్యం కొనుగోలు కేంద్రానికి పంపించిన 24 గంటల్లోగా సొమ్మును రైతులు బాతాకు జమచేస్తామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. సొసైటీ పరిధిలో పెదవేగితోపాటు వంగూరు,కూచింపూడి గ్రామాల్లో మరో 2 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెదవేగి,లక్ష్మీపురం గ్రామ సర్పంచ్లు తాతా శ్రీరామ్మూర్తి, మేక కనకరాజు, సొసైటీ డైరెక్టర్ కొమ్మిన సతీష్, గిత్త సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం విక్రయాల్లో రైతులకు వెసులుబాటు : వెంకట్



**పోడూరు,మేజర్ న్యూస్:** ధాన్యం విక్రయాల్లో రైతులకు ప్రభుత్వం అనేక విదాలుగా వెసులుబాటు కల్పించిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. పోడూరు మండలం కవిటం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం వెంకట్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమ శాతం 17పాయింట్లుగా నిర్ణయించడంతో పాటు ధాన్యం మద్దతు ధర కూడా పెంచిం దన్నారు. ఈ కార్యక్రమానికి సొసైటీ అధ్యక్షుడు ఊడిగ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి, సర్పంచ్ చుట్టిగుళ్ల పూర్ణిమ,ఎంపీడీవో బి.మం గాకుమారి, కార్యదర్శి కృష్ణవేణి, గ్రామటీడీపీ అధ్యక్షుడు గుబ్బల అప్పన్నస్వామి, సొసైటీమాజీ అద్యక్షుడు కర్రి శ్రీనివాసరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు గుత్తుల త్రిమూర్తులు,కడలి వెంకటేశ్వరరావు నాయకులు దొంగ గవరయ్య, మేడపాటి నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పీఎం కిసాన్ నిధులు విడుదల : ఎంఏఓ భవాని



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయబడతాయని మండల వ్యవసాయ అధికారి జె.భవాని తెలిపారు. ఈసందర్భంగా ఏ వో మాట్లాడుతూ మండలంలో 10009 మందికి అన్నదాత సుఖీభవ నగదు ఐదుకోట్ల రూపాయలు,రైతులకు పిఎం కిసాన్ నగదు 1 కోటి54 లక్షల రూపాయలు మండల రైతుల ఖాతాల్లోకి జమ చేయబడతాయని అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంను ప్రత్యక్ష ప్రసారాన్ని మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో రైతులు వీక్షించుటకు అన్ని ఏర్పాట్లు చేయబడ్డా యని,రైతులందరూతమ,తమ రైతు సేవా కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని వీక్షించగలరని ఏ వో భవాని పేర్కొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన మద్ది దేవాలయం





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** కార్తీక మాసం 4వ మంగళవారం సందర్భంగా మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో స్వామివారి దర్శనార్థం పరిసర ప్రాంతాల నుండి కాకుండా,సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీ స్వామివారికి తమలపాకులతో అష్టోత్తర పూజలు,అన్నప్రాసనలు,వాహన పూజలు జరుపుకున్నారు. ఉసిరి చెట్టు వద్ద కార్తిక దీపాలను వెలిగించారు. స్వామి వారి దర్శనార్థం ఈరోజున 40వేల మందికి పైగా భక్తులు విచ్చే శారు. మధ్యాహ్నం 3 గంటల వరకు సుమారు 16 వేల మంది భక్తులకు నిత్య అన్నదాన సత్రంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. దేవస్థానంకు వివిధ సేవల విరాళాల రూపేణా రూ.9,95,438లు ఆదాయం వచ్చింది. గతంలో ఎన్నడూ ఇంత ఆదాయం లేదు. ఇదే ప్రథమం. చక్రదేవరపల్లి గ్రామస్తులు,దాతలు సహకారంతో స్వామివారి కార్తీక మాస అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జంగారెడ్డి గూడెం ఏఎస్పి సుస్మిత పర్యవేక్షణలో సిఐ సుభాష్,లక్కవరం జంగారెడ్డి గూడెం, తడికల పూడి,జంగారెడ్డిగూడెం ట్రాఫిక్ ఎస్సైలు ఎస్కె జబీర్, వరప్రసాద్, చిన్నారావు, కుటుంబరావు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జంగారెడ్డి గూడెం అగ్నిమాపక సిబ్బంది,బొర్రంపాలెం పి హెచ్ సి వారిచే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ సహాయ కమిషనర్,కార్యనిర్వాహణ అధికారిణి ఆర్ వి చందన తెలిపారు.

## ఫోటోగ్రఫీ సృష్టికర్త డాగ్యురే సేవలు అభినందనీయం



**భీమడోలు,మేజర్ న్యూస్ :** ఫోటోగ్రఫీ సృష్టికర్త డాగ్యురే సేవలు అభినందనీయమని, ఫోటోగ్రఫీ పలువురికి ఉపాధి కల్పన ఏర్పాటు చేస్తున్నాయని, భీమడోలు సర్కిల్ ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సి.హెచ్. ప్రభు చౌదరి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో సంఘ సభ్యులు మంగళవారం భీమడోలు సంతపేటలో గల డాగ్యురే, అబ్దుల్ కలాం వేదిక వద్ద డాగ్యురే జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. వారి విగ్రహాలకు పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ సాధారణ స్థాయి నుంచి సాంకేతికపరంగా అభివృద్ధి చెంది డిజిటల్ స్థాయికి చేరిందన్నారు.ఈ నేపథ్యంలో సెల్ ఫోన్ల సంస్కృతి ఫోటోగ్రాఫర్ల ఉపాధిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లను ఆదుకోవాలని కోరారు.

## మెప్మా ఆర్పీ సమస్యలను పరిష్కరించాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మెప్మా ఆర్పీ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సీఎం ఎంకే నాగమణికి ఆర్పీల జిల్లా సంఘం నాయకులు ఎస్.కె సుభాషిని ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు ఎం.నాగలక్ష్మి,కార్యదర్శి మోహిని కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఏసిఈ ఆశ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చి, ప్రశాంతంగా పరీక్షల నిర్వహించాలని ఆర్.ఆశ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఏసీఈ తెలిపారు. 2025 26 విద్యా సంవత్సరంలో జరగబోయే ఎస్ ఎస్‌సి మార్చి 2026 ఎగ్జామినేషన్‌కు సంబంధించిన పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయని తెలుసుకోవడం కోసం మంగళవారం ఏసీఈ ఆశ పరీక్ష కేంద్రాలను సందర్శించారు. మండలంలోని శ్రీనివాసపురం జడ్పీహెచ్ఎస్ జంగారెడ్డిగూడెంలోని జడ్పీ బాయ్స్,గర్ల్స్,తపస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్, నారాయణ,శ్రీ చైతన్య, ప్రతిభ పాఠశాలలను పరిశీలించారు. ఈ పరిశీలనలో వారు విద్యార్థులకు బెంచీలు,కరెంట్,వాటర్,ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం తదితర అంశాలను పరిశీలించారు.వీరితోపాటు కొయ్యల గూడెం డివైఈఓ రామన్న దొర, జంగారెడ్డిగూడెం ఎంఈఓలు 1,2 బి.రాముడు,జి.రాములు, తదితరులు ఉన్నారు.

# శాఖ గ్రంథాలయంలో చెస్,మ్యూజికల్ చైర్స్ పోటీలు



నరసాపురం, మేజర్ న్యూస్ : ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారంవివిధ సాహిత్య-క్రీడా పోటీలు నిర్వహించారు. మొదటగా నిర్వహించిన చెస్ పోటీ నిర్వహించారు. ఈ చెస్ పోటీని నిర్వాణ సుధీర్ మోహన్, భాస్కర్ల గణేష్ (చెస్ కోచ్) పర్యవేక్షించగా, కార్యక్రమాన్ని రీడర్స్ ఫొరం గ్రేడ్-1 లైబ్రేరియన్ కే.జె.ఎస్.ఎల్. కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇటువంటి పోటీలు పిల్లల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి పెంపొందించేందుకు ఉపకరిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం మ్యూజికల్ చైర్స్ పోటీని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆత్మూరు రమ నిర్వహించారు. పిల్లల్లో ఉల్లాసం, ఉత్సాహం నింపిన ఈ పోటీలో విద్యార్థులు చురుకుగా పాలొ న్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సుబ్బారావు, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొండపాటి చిట్టిబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ట్రెజరర్ సమత, భట్టిప్రోలు సత్యనారాయణ,సూర్యం బాబు, గ్రంథాలయ పాఠకులు, టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.ఈ రోజు నిర్వహించిన కార్యకమాలలో స్థానిక విద్యాసంస్థల నుండి సుమారు 100 మంది పిల్లలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.బుధవారం మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కే జె ఎల్ ఎస్ కుమారి తెలిపారు.

## రైతుల సంక్షేమానికి కృషి చేయాలి : 'దేశం' నేత నాయుడు



**నరసాపురం,మేజర్ న్యూస్:** రైతుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు కోరారు. మండలంలోని మల్లవరం సొసైటీ చైర్మన్‌గా నియమితులైన సంధి నరసింహారావు మంగళవారం నాయుడు నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ రైతులు ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాల వల్ల ఇబ్బందులు పడుతున్నారని, సొసైటీ పరంగా వారిని ఆదుకునేందుకు పూర్తిస్థాయిలో పనిచేయాల న్నారు. అనంతరం నాయుడు నూతన సొసైటీ చైర్మన్ నరసిం హారావుని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

**- పొలమూరు హై స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏడి సత్యనారాయణ**



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** పొలమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం మధ్యాహ్న భోజన పథకం అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని బియ్యం,కోడిగుడ్లు నిల్వలను పరిశీలించారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంట తీరును నిర్వాహకుల్ని అడిగి తెలుసుకున్నారు. బియ్యంలో గంజిని తొలగించకుండా ఇగిరి పోయేలా అన్నం ఉడికించాలని నిర్వాహకులకు సూచించారు. నిల్వకోడి గుడ్డులు ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలకు వండి పెట్టకూడదని హెచ్చరించారు.శుచి, శుభ్రత పాటించి ఆహార పదార్థాలను తయారు చేసి విద్యార్థులకు వడ్డించాలని కోరారు.అలాగే పిల్లల వినియోగిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించి నాలుగు దఫాలుగా క్లీనింగ్ చేయాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక ద్వారా చక్కటి తర్ఫీదును ఇచ్చి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఇన్చార్జి హెచ్ఎం కోడి చంద్రశేఖర్ ను కోరారు.ఆయన వెంట ఎంఈఓ ఉంగరాల నాగేశ్వరరావు,ఎం డి ఎం సహ అధికారి ఆశీర్వాదం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత వర్గాలకు సమానత్వాన్ని కల్పించాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** దేశంలో జరుగుతున్న ఎస్టి,ఎస్సి, బిసి, మైనార్టీ వర్గాలపై దాడులను అరికట్టాలని దళిత వర్గాలకు సమాన త్వాన్ని కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల సమితి డిమాండ్ చేసింది.సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి,తహసిల్దార్ స్లీవా జోజికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ దేశంలో ఎస్సీ,బీసీ, ఎస్టి,మైనారిటీ వర్గాలపై దాడులు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, వీటి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి కుంచే వసంతరావు, దాసరి నాగభూషణ రావు,చంద త్రిమూర్తులు,చాగంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్ధులకు అవగాహన




**నర్సాపురం, మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం జరుపుకునే చైల్డ్ సేఫ్టీ వీక్ సందర్భంగా, అర్పణ్ ఎన్జీఓ పిల్లల హక్కులు, భద్రత శ్రేయస్సును ప్రోత్స హిస్తూ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమా నికి అనుగుణంగా, పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆఫ్స అసోసియేట్స్ సహకారంతో నవంబర్ 14 నుంచి 20 వరకు జరిగే ఆబ్జర్వేషన్ వీక్‌లో అవగాహన కార్యక్రమాలు ఇంటరాక్టివ్ సెషన్‌లను నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని మున్సిపల్ ఇంగ్లీష్ మీడియం టెన్త్ వార్డ్ విద్యార్థులకు బాలల హక్కులు, రహదారి భద్రత, వ్యక్తిగత రక్షణ విద్య అంశాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని పడాల చారిటబుల్ ట్రస్ట్ పశ్చిమగోదావరి జిల్లా కోఆర్డినేటర్ ఆకుల మౌనిక ఆధ్వర్యంలో వాలంటీర్లు రొంగల శైలజ, జాస్మిత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల మౌనిక మాట్లాడుతూ ఈ వారంలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, విద్యార్థులు ఇంటి వద్ద, పాఠశాలలో బహిరంగ ప్రదేశాల్లో తీసుకోవలసిన రక్షణ విషయాల గురించి, వివిధ రకాల పిల్లల దుర్వినియోగం తదితర అంశాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టౌన్ ఎస్సై విజయలక్ష్మి, అడ్వకేట్ పిప్పళ్ళ సుప్రజ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే బాల కుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు,సర్పంచులకు ఒక్కరోజు శిక్షణ



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళ వారం మహాత్మా గాంధీ, డా' బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలుతో ఘనంగా నివాళ్లు అర్పించి,పంచాయతీ కార్యదర్శులకు, గ్రామసర్పం చులకు ,ఉపసర్పంచులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన్నట్లు ఎంపీడీఓ బి భార్గవి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 2025 - 2026 ఆర్థిక సంవత్సరంనకు ఆర్ జి ఎస్ ఎ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏల్ఎస్డిజి థీమ్ 5 అంశము, క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పర్యావరణాన్ని పరిరక్షించడం,పచ్చదనాన్ని పెంపొందించడం అంశంపై వివరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఆనందకుమార్, ఏవో అబ్దుల్ సలామ్,పలు గ్రామాల సర్పంచ్‌లు,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో 2 రోజుల శిక్షణ : ఎంపీడీవో వీరభద్ర రావు



**నర్సాపురంరూరల్, మేజర్ న్యూస్ :** స్థానిక సుస్థిరత, అభి వృద్ధి లక్ష్యం దీమ్ -5, గ్రామాలను పరిశుభ్రత పచ్చద నంగా తయారు చేసేందుకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు మూడు రోజులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీ వో వీరభద్ర రావు తెలిపారు. 19వ తేదీ ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు,ఉప సర్పంచ్లు,కార్యదర్శులకు శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. 20వ తేదీ స్వయం సహాయక సంఘాల నుండి గ్రామానికి ఇద్దరు చొప్పున,వి ఓలు ఇద్దరు చొప్పున శిక్షణ ఇస్తామన్నారు. 21వ తేదీ మండలంలోని కొత్త నవరస పురం గ్రామంలో గ్రీన్ అంబాసిడర్స్, గార్డులకు పారిశు ద్యం అమలు, పూర్తిస్థాయి సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామం అమలు చేయడంతో పాటు శిక్షణ ఇవ్వటం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొనివిజన్ 1947కు సహకరించాలని ఎంపీడీవో కోరారు. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు



**ఏలూరు,మేజర్ న్యూస్.** ఏలూరు బాలల గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు. డ్రాయింగ్, జె.సుజయ్ కృష్ణ (కళారత్న), డ్రాయింగ్ బోధకులు, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సాయంత్రం వ్యాసరచన న్యాయ నిర్ణేతగా పామర్తి రంగారావు, తెలుగు టీచర్ వ్యవహరించారు, వారు ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో గల పుస్తకాలను వినియోగించు కోవాలని 50 మంది విద్యార్థులకు గ్రంథాలయ మెంబర్షిప్ కట్టించారు. కార్యక్రమం అనంతరం గ్రంథాలయ ప్రతిజ్ఞ,అనంతరం ర్యాలీ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ఏం.శోభ,గ్రంథాల అభివృద్ధి కమిటీ సభ్యులు వి.కొండల రావు,జి.నరసింహారావు,ఎల్ చాముండేశ్వరావు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించడం జరిగింది.

## శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన స్వచ్ఛ్ ఆంధ్ర కో- ఆర్డినేటర్ రోహిత్




**నరసాపురం,మేజర్ న్యూస్:** శ్రీ వైయన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ 1 అండ్ 2 విభాగాల ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర శిక్షణా తరగ తులను స్వచ్ఛ ఆంధ్ర జిల్లా కోఆర్డినేటర్ పి రోహిత్ విద్యానంద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన వైస్ ప్రిన్సిపాల్ కె ఎస్ వి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సభలో పాలకవర్గ సభ్యులు, శాస్త్రవేత్త, సలహాదారు ఆర్ వి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చదువుతోపాటు సంస్కారం నేర్చుకుని, ఇతరులు స్వచ్ఛందంగా జీవించే విధముగా నడుచుకోవాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని, నేర్చుకున్న విషయాలను ప్రజలందరికి తెలియజేసి చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతం విభాగాధిపతి కె.వి.ఆర్.బి వరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ 1 అండ్ 2 పి ఓ లు ఎస్ యాకోబు, సోమేశ్వరి తదితరులు మాట్లాడారు.

## సీతారాంపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని సీతారామపురం రైతు భరోసా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రమును సీతారామపురం సొసైటీ అధ్యక్షులు కొలవకులను వీరాస్వామి (తాతాజీ) మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ, సహాయ వ్యవసాయ సంచాలకులు పివిఎంఎస్ ప్రసాద్, సర్పంచ్ పులపర్తి భ్రమరాంబిక, మండల వ్యవసాయ అధికారి అడబాల జ్యోషిల , ఎంఎల్ఓ జోసెఫ్ పాల్ తదితరులు పాల్గొన్నారు. బుధవారం సార్వ రైతు భరోసా పరిధిలో అన్నదాత సుఖీభవ టీ పీఎం కిసాన్ రెండో విడత పంపిణీ కార్యక్రమం జరుగుతుందని నరసాపురంలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు రైతులందరూ పాల్గొనవలసిందిగా మండల వ్యవసాయ అధికారి కోరారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై జరుగుతున్న అన్యాయాలు అరికట్టాలి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఇతర పేదలకు రక్షణ కల్పించాలని సామాజిక న్యాయం దక్కేల ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి గొలిమే బాల యేసు మంగళవారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజుకు వినతి పత్రం సమర్పించారు. సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన నిరసన పిలుపులో భాగంగా సామాజిక న్యాయం, ఆత్మగౌరవం అట్టడుగు ప్రజలకు అందించాలని కోరుతూ మండల సిపిఐ,బి కేయంయు ఆధ్వర్యంలో నిరసన తెలిపి నాయకులు,కార్యకర్తలు మెమోరా ండం ఆర్ఐకు సమర్పించారు. సిపిఐ నిరసనను తమరు ప్రభుత్వాల దృష్టికి తీసుకొని వెళ్ళవల్సిందిగా బాల యేసు ఆర్ఐను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,బికేఎంయు నాయకులు, కార్యకర్తలు యడ్లపల్లి రమేష్, యడ్లపల్లి సుబ్బారావు, ఏపూరి వెంకన్న,బసవ ప్రసాద్,చిన్ని కృష్ణ, శ్రీకాకుళం సత్యవతి, కొత్తపల్లి నాగరాజు, ఉండి నాగరాజు, గొల్లగూడెం శ్రీను, జాలాది సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# 48వ రోజుకు స్వాముల భిక్షలు



**కామవరపుకోట, మేజర్ న్యూస్:** మండల కేంద్ర ంలోని శ్రీ వీరభద్రస్వామి అన్నదాన కమిటీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో స్థానిక వీరభద్రస్వామి ఆలయ ంలో కొనసాగుతోన్న భిక్షలు మంగళవారంతో 48వ రోజుకు చేరుకు న్నాయి. 48వ రోజు భిక్షలను జీలకర్రగూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు ఎస్ఆర్ఆర్. రామకృష్ణంరాజు ( చినబాబు ), మండల పరిషత్ ఏవో సత్యవేణి, అల్లంచర్లకు చెందిన యర్రంశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మద్దిపోటి నాగేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షుడు ఎల్ఎస్ఎన్.రాజు, అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు, నందూరి ప్రభాకర్,కానూరి సతీష్, వీరంరెడ్డి వాసు బాబు,బూరగాన శ్రీనివాస్, మారం నాగేశ్వరరావు, మారం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గాంగేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన





**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తడికలపూడి శ్రీ గంగాపార్వతీ సమేత గాంగేశ్వరస్వామి ఆలయంలో మంగళ వారం సాయంత్రం మాసశివరాత్రి సందర్భంగా లక్షబిల్వార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీ పరేశ్వరులకు పూజలు చేసిన అనంతరం కళ్యాణం నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో మహాశివుని చిత్రాలను ముగ్గులతో చిత్రించారు. కోటి దీపాలతో దీపాలంకరణలు కనువిందుగా ఏర్పాటు చేశారు. గ్రామంలోని భక్తులు అందరూ తరలిరావడంతో ఆలయానికి ప్రత్యేక శోభ సంతరించుకుంది. ప్రత్యేక మండపంలో పార్వతీ పరమేశ్వరులకు కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.

# బాలలందరూ చదువుకోవాలి




ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ : దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు ఈ నెల 14 నుండి20 వరకు జరుగుతున్నాయి. వైయస్సార్ కాలనీ నందు మంగళవారం బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి సెంటర్ కో-ఆర్డినేటర్ భలే సురేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దిద్ల ఆంజిలో, ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీ ఎస్.టి.ఏ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.జె.ఏ.స్టీవెన్,ఏలూరు లయన్స్ క్లబ్ జిల్లాకో-ఆర్డినేటర్ ఎం జి ఎఫ్ లయన్ విజి ఎంవిఆర్ కృష్ణారావు పాల్గొన్నారు. ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దిద్ల యాంజిలో మాట్లాడుతూ ప్రభుత్వం అనేక హక్కులు బాలలకు కల్పిస్తుందని, అదేవిధంగా స్వచ్ఛంద సంస్థలు కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని, బాలలందరూ చదువుకుని ముందుకు వెళ్లాలని, పేదరికం నుండి బయటపడాలని, దానికి చదువు ఒకటే మార్గం అని తెలియజేశారు.ప్రభుత్వ ఉపాధ్యాయుని కిరణ్ కుమారి మాట్లాడుతూ బాలికలందరూ శరీరంలో వచ్చే మార్పులను ఎప్పుడు గమనించి తమ తల్లులకు తెలియజేయాలని కోరారు.ఈ సందర్భంగా జరిగిన పోటీలలో గెలుపొందిన వారికి లయన్ కృష్ణా రావు సౌజన్యంతో బహుమతి ప్రధానోత్సవం జరిగింది.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత : ఎంపిపి రామిశెట్టి






ముదినేపల్లి,మేజర్ న్యూస్ : పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో థీమ్-5 , క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లీన్ అండ్ గ్రీన్ నిరంతర ప్రక్రియగా కొనసాగినానాడే ఫలితాలు కనిపిస్తాయన్నారు. మండలంలో కొన్ని గ్రామాల్లో చెత్తను రోడ్ల ప్రక్కన వేస్తున్నారని దీనిపై స్థానిక గ్రామ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. ఇండ్ల పరిసరాలు పరిశుభ్రంగా చూసుకోవాలన్నారు. పారిశుధ్య పరిరక్షణతోనే ఆరోగ్య వంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో అశోక్, ఏవో రమణారావు, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కి వినతి పత్రం



కుక్కునూరు,మేజర్ న్యూస్ : దళిత, గిరిజన, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, అరాచకాలను అరికట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పిలుపు మేరకు కుక్కునూరు మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య మాట్లాడారు.మోదీ పాలనలో దళిత,గిరిజన,మైనార్టీల పై దాడులు ఎక్కువగా పెరిగాయన్నారు.బీజేపీ ప్రభుత్వం కనుసన్నల్లో రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తుందని విమర్శించారు.అనంతరం కుక్కునూరు తాసిల్దార్ రమేష్ బాబు కి నాయకులు వినతి పత్రం అందజేశారు.నిరసనలో ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా. శ్యామల, కురాకుల. బాబూరావు, సోడే.శ్రీను, నారం. దుర్గారావు పాల్గొన్నారు.

## శాఖాగ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు



పాలకొల్లు,మేజర్ న్యూస్ : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నవంబర్ 14 నుండి ప్రారంభం అయ్యాయి,స్థానిక మారుతి థియేటర్ వద్ద గల శాఖా గ్రంథాలయంలో ఐదవ రోజు మంగళవారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఘనంగా నిర్వహించారు. స్థానిక భారతీయ విద్యాభవన్స్, బివిఆర్ఎం గర్ల్స్ హైస్కూల్,పిఎల్ కే హైస్కూల్స్ తదితర విద్యాసంస్థల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్, లైబ్రేరియన్ వర్దనపు శాంతకుమారి పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ చైర్మన్ వంగా నరసింహారావు, వైస్ చైర్మన్ పీతల వెంకట ఆనంద్ కుమార్, కార్యదర్శి కెవివి సత్యనారాయణ,సహాయ కార్యదర్శి జి.సీతారాం, పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే, బైలా శ్రీధర్, సరిదే మాధవి,మజ్జి సన్యాసినాయుడు,పిఆర్‌ఓ ఎమ్.ఎన్.వి సాంబశివరావు తదితరులు ప్రాతినిధ్యం వహించారు.

## సామాజిక న్యాయం - సమానత్వం కోసం పోరాడాలి

**- దళితులు మైనారిటీలు గిరిజనులపై జరుగుతున్న దాడులు ఆపాలి**




ఏలూరు,మేజర్‌న్యూస్ దళితులు,మైనారిటీలు, గిరిజనులపై జరుగుతున్న దాడులు ఆపాలని, కుల వివక్షత, అణిచివేతను నిర్మూలించడానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న కుల వివక్షతకు,కుల అణిచివేతకు వ్యతిరేకంగా, దళిత,గిరిజన, మైనారిటీల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని సిపిఐ జాతీయ సమితి దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, ఆందోళనలు ధర్నాలు చేయమని పిలుపునిచ్చిన నేపధ్యంలో సామాజిక న్యాయం ఆత్మగౌరవం నినాదంతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఒకప్పుడు కేవలం ఉత్తరభారతానికే పరిమితమైన కులపరమైన దాడులు,వివక్షత బిజెపి పరిపాలనలో దేశం అంతా విస్తరించిందని విమర్శించారు.మన రాష్ట్రంలో కూడా పచ్చని కోనసీమ,తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాలలో కొన్ని ప్రాంతాలకు వ్యాపించి కుల ప్రేరేపిత దాడులు జరగడం విచారకరం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు కొంపల్లి కృష్ణమాచార్యులు,సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శులు కురెళ్ల వరప్రసాద్,అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా,కార్యవర్గ సభ్యులు మావూరి విజయ,కొల్లూరి సుధారాణి,గొర్లి స్వాతి,బళ్ల కనకదుర్గారావు,కొండేటి బేబీ,శాయన అఖిలాష్ కుమార్,పొటేలు పెంటయ్య,బాలిన కృష్ణ ప్రసాద్,కొండేటి రాంబాబు,కాటూరి శ్రీధర్,తమ్మిశెట్టి రమణయ్య,ఉప్పులూరు లక్ష్మి,భవాని, ప్రభావతి,జ్యోతి,జోజి మేరీ,గౌరీ, ఏడుకొండలు, జుజ్జువరపు సురేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శివకుమార్,సాదిక్,సిద్దు, అడ్డగర్ల సాకేత్,కనకదుర్గ,జ్యోతి, రాజ్యలక్ష్మి, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయటం దారుణం



కైకలూరు,మేజర్ న్యూస్ : ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరి వెంకట రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని వైసీపీ రాష్ట్ర ఈసీ సభ్యులు, రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి సిఏబీవీ రావు ఖండించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నిరంకుశ పాలన నడుస్తుంది. రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని అక్రమ అరెస్టులు చేస్తున్నారు.అరెస్టులతో ప్రశ్నించే గొంతులను నొక్కలేరు అన్నారు.సంక్షేమం, అభివృద్ధి చేయలేక కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులను, కార్యకర్తలను అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేద్దాం అని చూస్తుంది. మొన్న హిందూపురం లో టీడీపీ గూండాలు వైసీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేస్తే దాని మీద పోలీస్ వారు ఎటువంటి చర్యలు తీసుకోరు అన్నారు. అక్రమ అరెస్టులకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు భయపడరు అని అన్యాయాన్ని, కూటమి దుర్మార్గాలను ప్రశ్నిస్తూనే ఉంటారు అని ప్రజల తరపున పోరాడుతూనే ఉంటారు అని తెలియచేసారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



పాలకోడేరు,మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలో బాగంగా పాలకోడేరు హైస్కూల్లో మాదక ద్రవ్యాలు వలన కలిగే అనర్థాలు గురించి సైకాలజిస్ట్ కేసి హెచ్ వీర్రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లడుతు విద్యార్ధిని విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల భవిష్యత్తు పాడుచేసుకోవద్దని మాదక ద్రవ్యాలతో వాడటం వలన ఆరోగ్యంపాడుఅవుతుందని తల్లిదండ్రులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడతారని వాటికి ఎవరు కూడా అలవాటు పడొద్దనిహెచ్చరించారు.ఈ కార్యక్రమం లో తెన్నేటి మాస్టారు హెడ్ కానిస్టేబుల్ పి.వెంకటేష్ గ్రంథాలయ అధికారి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## కొప్పాక గ్రామ వీఆర్వో అనారోగ్యంతో మృతి



పెదవేగి,మేజర్ న్యూస్: పెదవేగి మండలం కొప్పాక గ్రామ రెవెన్యూ అధికారి( వీఆర్వో) బి.రాజేష్(24) సోమవారం రాత్రి మృతి చెందాడు. తండ్రి మృతితో నాలుగేళ్ల కిందట వీఆర్వోగా విధుల్లో చేరిన రాజేష్ నాలుగు రోజుల కిందట అనారోగ్యానికి గురికావ డంతో ఏలూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న అతని ఆరోగ్య పరిస్థితి మరింతగా క్షీణించడంతో మణిపాల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. దెందులూరు మండలం దోసపాడు గ్రామానికి చెందిన రాజేష్, తండ్రి వీఆర్ఏగా పనిచేస్తూ వీఆర్వోగా పదోన్నతి పొందారు. అతని అకాల మరణంతో రాజేష్ ఆర్వోగా ఉద్యోగంలో చేరాడు. అతనికి తల్లి, వివాహమైన సోదరి ఇన్నారు. నాలుగేళ్లుగా వీఆర్వోగా పనిచేస్తున్న రాజేష్ ఆనారోగ్యంతో అకాల మరణం పొందడంతో పెదవేగి తహసీల్దారు ఎన్వీ భ్రమరాంబ. అర కేబవీసారది. వీఆర్వోలు రాజేష్ మృతదేహానికి నివాళలతి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## వై.ఎస్.ఆర్.సిపి అధికార ప్రతినిధి వెంకటరెడ్డి అరెస్టు అక్రమం

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : వై ఎస్.ఆర్.సి.పి అధికార ప్రతినిధి కరుమూరి వెంకటరెడ్డిని అక్రమంగా అరెస్టు చేయటం చాలా దారుణమని మండలంలోని లక్కవరం ఎంపీటీసీ,వైసీపీ సీనియర్ నాయకులు దల్లి వెంకట మోహన రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్‌లో వెంకటరెడ్డి తన ఇంట్లో ఉండగా ఉదయం 7 గంటలకు ఆయనకు కనీసం నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయటం కూటమి ప్రభుత్వంలో ఆగని వేధింపులు,అక్రమ అరెస్టులతో పరిపాలన జరుగుతోందని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# షెల్టర్ జోన్‌గా ఏలూరు?



**-పోలీసులకు పట్టుబడ్డ 15 మంది మావోలు**
**-ముందస్తు సమాచారంతో ఏలూరు గ్రీన్ సిటీలో నక్సల్స్ స్థావరంపై దాడి**
**-చాకచక్యంగా అరగంటలోనే అదుపులోకి**
**-స్వయంగా నాయకత్వం వహించిన ఎస్పి ప్రతాప్ శివకిషోర్**
**-రెండు దశాబ్దాల తరువాత మళ్ళీ నక్సల్స్ కదలికలు**

**ఏలూరు,సూర్యప్రతినిధి :** ప్రశాంతగా ఉండే ఏలూరు ను మావోయిస్టులు ఎందుకు తమ సురక్ష ప్రాంతంగా ఎంచుకున్నారు? ఇక్కడ నుంచి తమకార్యకలాపాలు విస్తరించే నిర్ణయం వెనుక ఉన్న వ్యూహం ఏమిటి? చానాళ్ల క్రితమే కార్యాకలాపాలు నిలిచినా మళ్ళీ జీవం పొసేలా ఎందుకు తెగించారు.. ఇప్పుడు ఇలాంటి ప్రశ్నలతో ఉమ్మడి పశ్చిమ గోదావరి ఉలిక్కి పడింది. ఏలూరు కేంద్రం లో మావోయిస్టు లు స్థావరం ఏర్పాటు చేశారన్న సమాచారం అటు పోలీస్ వర్గాలను ఇటు సామాన్య ప్రజలను గుక్కతిప్పుకోనియకుండా చేసింది. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 15మంది మావోయిస్టులు ఏలూరు లోనే నెలరోజులుగా ఉండటం అదికూడా పోలీస్‌లు, ఇంటెల్జెన్స్ కళ్ళుకప్పి వ్యవహరించడం అందరిని ఆశ్చర్యపరుస్తోంది.వాస్తవానికి ఎవరికి అనుమానం రాకుండా మావోయిస్టులు జాగ్రత్తలు తీసుకున్నారు. నిరుద్యోగ యువత కు స్థానికంగా ఉద్యోగాలు ఇప్పించే కాంటాక్ట్‌ర్ పేరిట నివాసం తీసుకోవటం ఒకఎత్తయితే..పోలీసులు మంగళవారం అదుపులో తీసుకున్న వారంతా ఒడిషాకు చెందిన వారు కావటం అంతకుమించి పోలీస్ లు వీరు షెల్టర్ తీసుకున్న ఇంటి పై దాడి చేసినప్పుడు ఎటువంటి ప్రతిఘటన లేకుండా లొంగి పోవటం మరో చిత్రం. ఏలూరు పరిసరాల్లో వీరి కదలిక కేవలంరాత్రి సమయాలకే పరిమితమైనట్టు మరో సమాచారం. దీనిని బట్టి చూస్తే షెల్టర్ నుంచే వీరంతా ఏలూరు లోనే రెక్కీ నిర్వహించారా అనే అనుమానాలు తలెత్తు తున్నాయి. ఒక వేళ రెక్కీ నిర్వహిస్తే ఎవరిని టార్గెట్ చేశారు? పోలీస్ అధికారులనా? రాజకీయ నాయుకులు నాఅనే అనుమానం లేకపోలేదు.అయితే పోలీస్ లకు పట్టుబడిన వారిలో ఎక్కువ మందిలో అటువంటి కోణమే లేదని చెబుతున్నారు.వారంతావిజయవాడలో పట్టుబడిన వారితో సమంతరంగా మూడు వారాలు అని కొందరు వారం క్రితమే అని ఇంకొందరు చెపుతున్న పోలీసులు స్పష్టత ఇచ్చే వరకు ఏది నిర్ధారణ అయ్యే తట్టు లేదు. ఏలూరు నగరం అటు విజయవాడ కు ఇటు భద్రాచలం, కాకినాడ కు చేరువుగా ఉండటమే కాకుండా అన్నిటికి మించి ఒడిశా వైపు వెళ్లే రైలు ప్రయాణం అనువుగా ఉందటం మరొ కారణం గా భావిస్తున్నారు. మావోయిస్టులు ఏలూరు లో షెల్టర్ చేరిన నాటి నుంచి ఇప్పటి వరకు ఏం చేశారు? ఎవరు వీరికి మార్గ నిర్దేశం చేశారు? అనే అంశాలు విచారిస్తున్నారు.అసలు షెల్టర్ నుంచి వీరి కదలికలు కూడా విచారిస్తున్నారు.అలాగే పోలీస్ లు అదుపులో తీసుకున్న వారి దగ్గర నుంచి ఎలాంటి ఆయుధాలు దొరక లేదని సమాచారం.

**- సాదా సీదాగా -**సాధారణంగా మైదాన ప్రాంతాలలో నేరుగా ఇప్పటి వరకు మావోయిస్టులు షెల్టర్ తీసుకోవడం అరుదు.తొలి సారిగా ఏలూరు లాంటి నగరంలో షెల్టర్ తీసుకోవటంఅందరిని విస్మయ పరుస్తోంది. షెల్టర్‌లోఉన్న వారంతా 40 లోపు వయస్సున్న వారే. వీరిలో కొందరు కోయ మరికొందరు ఒడిశా మాట్లాడున్నటు తెలుస్తోంది. వీరిలో కొందరు మావోయిస్టు సానుభూతి పరులని ఇంకొందరు ఇన్ఫర్మర్‌లుగా మరో సమాచారం.అలాగే వీరేవ్వరూ కూడా నక్సల్స్ వాడే యూనిఫారం గాని మరే ఇతర ఆయుధాలు లేకపోవటం గమనార్హం. అందరూ సాదా సీదా గానే కనిపించారు. పోలీస్ అదుపులో ఉన్న వారిని మహిళా పోలీస్ స్టేషన్లో విచారిస్తున్నారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్, అక్టోపస్ బృందం విచారణ కొనసాగిస్తున్నారు. వీరందరిని బుధవారం కోర్టు లో హాజరు పరచడం.. మీడియా కి వివరాలు తెలియ చేయ వచ్చని భావిస్తున్నారు.

**రెండు దశాబ్దాల తరువాత -**చాలా కాలం తరువాత ఏలూరు జిల్లాలో మావోయిస్టుల కదలికలు బైట పడ్డాయి. పోలీస్ ఉన్నతధికారులు జిల్లాలో నక్సల్స్ కదలికలు లేవని ఇంతకు ముందు అనేక సార్లు ధ్రువీకరించారు. చత్తీస్ ఘర్ లో ఎక్కడ ఎన్కౌంటర్ జరిగినా గోదావరి పరివాహకం లో అప్రమత్తం అయ్యేవారు. ప్రస్తుత ఏలూరు జిల్లా పరిధిలో పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు పరిధి లో స్పెషల్ పోలీస్ లు ఇంతకుముందు కూంబింగ్ చేసేవారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సమయం లో ముందస్తు చర్యలు తీసుకొనే వారు. ఈ మధ్య నక్సల్స్ అణచివెతకు ప్రత్యేక ఆపరేషన్ కొనసాగుతున్న తరుణం లో కూడా ఏలూరు రేంజ్ ఐ. జి అశోక్ కుమార్, ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఈ మధ్య పోలవరం సందర్శించారు. గడిచిన రెండు దశాబ్దాల తరువాత ఏలూరు లో మావోయిస్టులు పోలీస్‌దాడిలో పట్టుబడటం సంచలనం సృష్టించింది.

**-అమ్మో గ్రీన్‌సిటీ?-**ఏలూరు మినీ బైపాస్‌లో ఉన్న గ్రీన్ సిటీ మంగళ వారం ఒక్క సారిగా నగరమంతా మారుమోగి పోయింది. రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించింది. నక్సల్ని అదుపులో కి తీసుకునే క్రమంలో ఎస్పీ శివ కిషోర్ స్వయంగా పోలీస్ బృందాలకు నాయకత్వం వహించారు. మంగళవారం ఉదయం 11.45 నుంచి ఆపరేషన్ ఆరంభించి అరగంట వ్యవది లోనే పూర్తి చేశారు.ఆ సమయంలో గ్రీన్ సిటీ లోకి ఎవ్వరిని అనుమతించ లేదు. ముందుగా మావోయిస్టులు ఉన్న భవనం పరిసరాలు ను పోలీస్ తమ స్వాధీనం లోకి తెచ్చుకున్నారు. ఆ తరువాత భవనం లో ఎంత మంది ఉండవొచ్చాని అంచనా కు వచ్చారు. జిల్లా ఎస్పీ, ఏలూరు డీస్పీ తో సహ అంతా ఆ ప్రాంతం.. పరిసరాలు.. భవనం చుట్టూ ఉన్న మిగిలిన కట్టడాలు, గమనించారు. సాంకేతిక పద్ధతులు ద్వారా ముందుగా బేరీజు వేసి ఆ తరువాతే రంగంలోకి దిగారు.

## మున్సిపల్ పెండింగ్ బిల్లుల సమస్య

# పరిష్కారానికి కృషి

### - కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్టర్లు చేసిన వివిధ పనులకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలపై కేంద్ర ఉక్కు, భారీ పరిశ్ర మలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, మున్సిపల్ కమిషనర్ రామ చంద్రారెడ్డి, అధికారులతో సమావేశమయ్యారు. సోమ వారం భీమవరం మున్సిపాలిటీ పరిధిలో వివిధ పనులుచేసిన కాంట్రాక్టర్లు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మను కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి 172 పూర్తి చేసిన పనులకు రూ.18 కోట్ల 80 లక్షలు ప్రభుత్వం నుండి తమకు రావాల్సి ఉందని, బకాయి డబ్బులు ఇప్పించి సమస్యను పరిష్కరించవలసిందిగా వారు కోరారు. దీనిపై వెంటనే స్పందించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో మాట్లాడారు.ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం జరిగిన సమావేశంలో కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలపై మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి ఇతర అధికారుల నుండి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిధి పోర్టల్లో అక్టోబర్ నాటికి రూ. 25 కోట్ల 34 లక్షల విలువైన మొత్తం 261 పనులకు సంబంధించిన బిల్లులను నమోదు చేయడం జరిగిందన్నారు. వీటిలో 89 పనులకు గాను రూ. 6 కోట్ల 54 లక్షల నిధులు ఇప్పటికీ కాంట్రాక్టర్లకు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఇంకా 172 పూర్తి చేసిన పనులకు సంబంధించి రూ. 18 కోట్ల 80 లక్షలు ప్రభుత్వం నుండి రావాల్సి ఉందని ఆయన కేంద్రమంత్రికి వివరించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల సమస్యను మున్సిపల్ ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా చూస్తానని కాంట్రాక్టర్లకు హామీ ఇచ్చారు. అలాగే భీమవరంలో జరుగుతున్న పనులను వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆయన కోరారు.

## అర్ధరాత్రి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ ఆకస్మిక తనిఖీ





**- ఆస్పత్రిలో సమస్యలు,రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా**
**- రోగులకు,వారి సహాయకులకు విజిటింగ్ కార్డు ఇచ్చిన పుట్టా మహేష్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రాత్రి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.రాత్రి 11.30 సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దాదాపు 45 నిమిషాలు అన్ని విభాగాలను కలియ తిరిగి పలువురు రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం,ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పలువురు రోగులకు,వారి సహాయకులకు తన ఫోన్ నెంబర్ తో కూడిన విజిటింగ్ కార్డును స్వయంగా ఇచ్చిన ఎంపీ. సరైన వైద్యం అందకపోయినా,ఆసుపత్రిలో ఏదైనా ఇబ్బందులు ఎదురైనా లేదావారు అందరి ముందు చెప్పుకోలేని సమయాలను తనకు నేరుగాకాల్‌చేసి చెప్పాలని సూచించారు.ఐసీయూ, అత్యవసర విభాగం,జనరల్ వార్డ్,మహిళా ప్రసూతి ఆసుపత్రిలో పిల్లలకు,తల్లులకు అందుతున్న సేవలను పరిశీలించిన ఎంపీ రాత్రి డ్యూటీ రిజిస్టర్ తనిఖీ చేసి, విధుల్లో ఉన్న డాక్టర్లు,ఇతర ఆసుపత్రి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకుఅందించే మెడిసిన్స్ తనిఖీ చేసారు.డ్యూటీలో ఉన్న వైద్యులు, నర్సులతో మాట్లాడుతు వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు నర్సింగ్ సిబ్బంది. ప్రభుత్వంతో, ఆరోగ్యశాఖఅధికారులతో మాట్లాడి సిబ్బంది కొరత తొలగించేందుకు ప్రయత్నిస్తానని ఎంపీ వారికి హామీ ఇచ్చారు.

## శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్ర హెూమం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణములో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా రుద్ర హెూమం నందు భక్తులు తీసుకున్న 16 టిక్కెట్లు గాను 16 జంటలు చే పూజల అభిషేక్ పండిట్ బామ్మిడిపాటి వెంకన్న భక్తులచే పూజలు గావించారు ,ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు డిస్టర్బ్ , అభిషేక పండితు మద్దూరు సూరిబాబు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ సూపర్డెంట్ వాసు భక్తులకు చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు, ఆలయ సిబ్బందిపాల్గొన్నారు,